

భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ కార్యకర్తలు

భగత్‌సింగ్‌కు నివాళి

హైదర్‌నగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): సీపీఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతిని కూకట్‌పల్లిలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జి.కృష్ణ, శ్రీనివాస్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అల్లాపూర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): భారత స్వాతంత్ర్య పోరాట అమరవీరుడు భగత్‌సింగ్ 118వ జయంతిని అల్లాపూర్ డివిజన్ రాధాకృష్ణ నగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్లపురం శ్రీనివాస్, సుదర్శన్, గోపాల్ సింగ్, వెంకట్రామ్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సందీప్, జిత్తు, నాగరాజ్ గౌడ్, శర్మ, సుదర్శన్, రాగూర్ పాల్గొని భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

సౌర విద్యుత్ వినియోగంపై అవగాహన



సౌర విద్యుత్‌పై అవగాహన కల్పిస్తున్న విద్యుత్ అధికారులు

హైదర్‌నగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కాలుష్యాన్ని తగ్గించేందుకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ప్రచార కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విద్యుత్ అధికారులు ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు పీఎం సూర్యఘర్ యోజన, పీఎం కుసుమ్ యోజన, బయోగ్యాస్, సోలార్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టీజీఆర్ఈడీసీఎం జిల్లా అధికారి పవన్‌చందు, టీజీఎస్‌పీడీసీఎల్ కూకట్‌పల్లి ఏఈ చైతన్య, ఆల్విన్‌కాలనీ ఏఈ పీరునాయక్ సూచించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంలో భాగంగా సోలార్ రూఫ్ టాప్స్ ఏర్పాటు చేసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ఈ పథకంతో గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందన్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

'మన్ కీ బాత్' వీక్షించిన బీజేపీ నాయకులు



మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

హైదర్‌నగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.వంశీరెడ్డి సమక్షంలో హనుమాన్ శక్తి కేంద్రం ఇన్‌చార్జి పి.నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించేందుకు వివేకానందనగర్ క్లబ్‌హౌస్‌లో ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ లక్ష్మణ్ హాజరై పార్టీ నాయకులతో కలిసి కార్యక్రమాన్ని వీక్షించారు.

టీవీఆర్ కాలనీ కమాన్ ప్రారంభం



కమాన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కృష్ణారావు తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రతి కాలనీ, బస్తీకి చిరునామా అవసరమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ మేరకు బాలాజీనగర్ టీవీఆర్ కాలనీ కమాన్‌ను మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావుతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కాలనీలో భూగర్భ డ్రైనేజీ, పార్కు అభివృద్ధిపై స్థానికులకు ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, శర్మ, నవీన్ గౌడ్, అనిల్, లలిత తదితరులు పాల్గొన్నారు.

ఐడీఎల్ ట్యాంక్‌పై బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన



అధికారులకు సూచనలు చేస్తున్న మాజీ కార్పొరేటర్ బాబురావు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అన్నారు. ఐడీఎల్ ట్యాంక్ (రంగధాముని చెరువు)ను జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. కూకట్‌పల్లి గ్రామం, మూసాపేట్ పరిసర ప్రాంతాల నుంచి వచ్చే బతుకమ్మల ఊరేగింపు, నిమజ్జన ప్రక్రియ, సందర్శకులకు ఇబ్బందులు కలుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించారు. కార్యక్రమంలో ఈఈ రమేష్, ఏఈఈ వర్షిణి, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జి రంజిత్, నాయకులు కంచనపల్లి నాగరాజు, తులసీ రామ్, భాస్కర్‌రావు, ఎస్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓల్డుబోయినపల్లి డివిజన్‌గంగపుత్ర సంఘం కాలనీకి చెందిన పి.రాములుకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ఆయన భార్యకు అందజేశారు.

- ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి)



ప్రమాదవశాత్తూ టవర్ పైనుంచి పడి వ్యక్తి మృతి

హైదర్‌నగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పని చేస్తుండగా ప్రమాదవశాత్తూ కిందపడి టవర్ మెయింటెనెన్స్ కార్మికుడు మృతి చెందిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పశ్చిమబెంగాల్‌కు చెందిన సాగర్ మండల్ (29) కుషాయిగూడలో ఉంటూ మూర్తి అనే కాంట్రాక్టర్ వద్ద టవర్ మెయింటెనెన్స్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. పనిలో భాగంగా కేపీహెచ్‌బీ సర్దార్ పటేల్‌నగర్‌లో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తూ టవర్ పైనుంచి కిందపడిపోయాడు. గమనించిన కార్మికులు వెంటనే ఆస్పత్రికి తరలించగా వైద్యులు అప్పటికే మరణించాడని చెప్పారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే సాగర్ మండల్ మృతిచెందాడని అతడి స్నేహితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కేపీహెచ్‌బీ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

సొం'టూర్'కు పయనం

- ప్రయాణికులతో రద్దీగా పలు బస్టాండ్‌లు
- తగినన్ని బస్సులు లేకపోవడంతో పడిగాపులు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ, దసరా పండగలకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో బస్టాండ్లు రద్దీగా మారాయి. జేబీఎస్, ఉప్పల్ బస్టాండ్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఆరాంఘర్ ప్రాంతాల నుంచి ఆర్టీసీ రెగ్యులర్ సర్వీసులతో పాటు జిల్లాలకు ప్రత్యేక బస్సులు నడిపింది. ఆదివారం ఉదయం జూబ్లీబస్టాండ్‌లో రద్దీకి అనుగుణంగా కరీంనగర్ మార్గంలో ఎక్స్‌ప్రెస్ బస్సులు లేకపోవడంతో పెద్దసంఖ్యలో మహిళా ప్రయాణికులు గంటన్నరకు పైగా బస్సుల కోసం పడిగాపులు కాశారు. మెట్రోడీలక్స్, సూపర్‌లగ్జరీ బస్సుల్లో మహిళలకు ఉచితప్రయాణం లేకపోవడంతో ఆర్డీనరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులు పెంచాలని డిమాండ్ చేశారు. పండగ పేరుతో నడుపుతున్న ప్రత్యేక సర్వీసుల్లో 50 శాతం అధిక చార్జీలు వసూలు చేయడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. రద్దీకి తగినట్లు బస్సులు నడుపుతున్నామని అధికారులు చెబుతున్నా పలు జిల్లాలకు తగినన్ని బస్సులు లేవంటున్నారు.



జేబీఎస్‌లో బస్సులకోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

శివార్లనుంచి జిల్లాలకు సర్వీసులు

ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో ఆర్టీసీ ఎల్బీనగర్, ఉప్పల్, ఆరాంఘర్, కేపీహెచ్‌బీ, సంతోష్‌నగర్ ప్రాంతాల్లో ప్రయాణికుల కోసం షామియానాలు, కుర్చీలు, తాగునీరు సౌకర్యాలు ఏర్పాటు చేసింది. దసరా స్పెషల్ సర్వీసుల వివరాలకు టీజీఎస్ ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 సంప్రదించవచ్చన్నారు. పండగ రద్దీని దృష్టిలో పెట్టుకొని కొంతమంది ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు చార్జీలు పెంచారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

వరద తగ్గింది.. బురద మిగిలింది

(5వ పేజీ తరువాయి)

మురుగు నీరూ చేరడంతో ముంపు ప్రాంతాల్లో దుర్గంధం వెదజల్లుతోంది. చాదర్‌ఘాట్‌లోని శంకర్‌నగర్, మూసా నగర్, రసూల్‌పుర, వినాయక వీధి, అంబర్‌పేటలోని దుర్గానగర్, లంక తదితర ప్రాంతాల్లోని ఇళ్లలో భారీగా బురద పేరుకుపోయింది. రోడ్ల పరిస్థితి మరీ అధ్వానంగా మారింది. రోడ్లపై ఒకటి, రెండు అడుగుల మేర బురద ఉంది. వరద తగ్గడంతో ఇళ్లలోకి వస్తోన్న ముంపు బాధితులు బురద నుంచి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వయోధికుల బాధలు వర్ణనాతీతం.

బ్రిడ్జిలపై రాకపోకలు బంద్

వరద ప్రవాహం తగ్గినా చాదర్‌ఘాట్ కాజ్ వే బ్రిడ్జి, ముసారాంబాగ్ బ్రిడ్జిలను మూసి ఉంచారు. వరద ప్రవాహనికి కొట్టుకొచ్చిన చెత్తాచెదారం, బ్రిడ్జిలకిరువైపులా పేరుకుపోయిన బురదను తొలగించాల్సి ఉంది. దీంతో వాహనాల రాకపోకలను అనుమతించడం లేదు. బ్రిడ్జిలకు రెండువైపులా ఫెన్సింగ్ కొట్టుకుపోవడంతో పనులు జరుగుతున్నాయి.

జాతీయ హ్యాండ్‌బాల్ ఫైనల్లో తెలంగాణ



నిజాం కళాశాలలో పోటీలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ మినీ హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ జట్లు ఫైనల్ చేరాయి. ఆదివారం నిజాం కళాశాలలో జరిగిన బాలికల సెమీస్‌లో తెలంగాణ జట్టు 17-11తో తమిళనాడుపై, బాలుర సెమీస్‌లో తెలంగాణ జట్టు 19-5తో ఉత్తరాఖండ్‌పై గెలుపొందాయి. సోమవారం జరిగే ఫైనల్‌లో హరియాణాతో తెలంగాణ బాలికల జట్టు, ఢిల్లీతో తెలంగాణ బాలుర జట్టు తలపడనున్నాయి. సెమీస్‌లో నెగ్గిన తెలంగాణ జట్లను జాతీయ హ్యాండ్‌బాల్ సంఘం కార్యదర్శి ప్రీత్‌పాల్ సింగ్, రాష్ట్ర హ్యాండ్‌బాల్ సంఘం అధ్యక్షుడు మల్‌రెడ్డి రాంరెడ్డి, కార్యదర్శి పవన్ అభినందించారు.

నగరంలో నేడు రెండు ఇందిరమ్మ క్యాంటీన్‌లు ప్రారంభం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): నగరం లోని పేదలు, కార్మికులు, ఆటో డ్రైవర్లు, విద్యార్థుల భోజన భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా సోమవారం జీహెచ్ఎంసీ ఆధ్వ ర్యంలో కొత్త ఇందిరమ్మ క్యాంటీన్‌లు ప్రారంభం కానున్నాయి. మోతీ నగర్, ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్‌ల వద్ద ఏర్పాటు చేసిన క్యాంటీ న్‌లను మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి మేయర్ గద్వాల విజయ లక్ష్మి ప్రారంభించనున్నారు. భోజనం రూ. 5లకే అందించే ఇందిరమ్మ క్యాంటీన్‌లో జీహెచ్ఎంసీ పరిధిలో ఇప్పటికే 150 నడుస్తుండగా రోజుకు సగటున 30 వేల మంది లబ్ధి పొందుతున్నారు. మరో రెండు కొత్త క్యాంటీన్‌లను సోమవారం ప్రారంభించనున్నారు.

కాంగ్రెస్ మోసాలను బాకీ కార్డులతో ఎండగడతాం

(5వ పేజీ తరువాయి)

రూ. 2,500 ఇస్తామని చెప్పి ఒక్కో మహిళకు రూ. 55,000, వృద్ధులకు రూ.4000 పెన్షన్ ఇవ్వకుండా ఒక్కొక్కరికి రూ. 44,000 బాకీ ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు స్కూటీ ఇవ్వకుండా రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మోసాలన్నింటినీ గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామని తెలిపారు. బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థి మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను గెలిపించాలని ఆయన కోరారు. 'ప్రజెంట్ సిటీ' వరదలతో మునుగుతూ, దోమలతో జనం ఇబ్బందులు పడుతుంటే, 'ఫ్యూచర్ సిటీ' కడతానని సీఎం రేవంత్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. జనం లేని ఫ్యూచర్ సిటీకి మెట్రో వేస్తాననడం రేవంత్‌రెడ్డి చావు తెలివితేటలకు నిదర్శనమని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ షేక్‌పేట డివిజన్ అధ్యక్షుడు ప్రదీప్, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగర్ పరిసరాలు పింక్ మయం

(5వ పేజీ తరువాయి)

తెలిపారు. పింక్ రన్‌ను వచ్చే ఏడాది నుంచి ఖండాంతరాలకు విస్తరిస్తామన్నారు సుధారెడ్డి.



పింక్ రన్‌లో పాల్గొన్న కలెక్టర్ హరిచందన

విజేతలకు నగదు బహుమతులు

10కే విభాగంలో అంకిత్‌గుప్తా మొదటి స్థానం సాధించగా, రెండు, మూడు స్థానాల్లో కమలాకర్ దేశ్‌ముఖ్, శుభం సింధు నిలిచారు. మహిళల విభాగంలో సీమ, భారతి నైనా, సోనికాలు తొలి మూడు స్థానాల్లో నిలిచారు. ప్రథమ బహుమతికి మూడున్నర లక్షల రూపాయలు, రెండో స్థానంలో నిలిచిన వారికి రెండున్నర లక్షల రూపాయలు, మూడో స్థానంలో నిలిచిన వారికి లక్షన్నర రూపాయలతోపాటు ట్రోఫీలు అందజేశారు. ఐదు కిలోమీటర్ల మారథాన్‌లో మొదటి, రెండు, మూడవ బహుమతి విజేతలకు రెండున్నర లక్షలు, లక్షన్నర, లక్ష రూపాయల నగదు బహుమతులు అందజేశారు.


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆడపడుచులందరికీ సద్దుల బతుకమ్మ &
దసరా శుభాకాంక్షలు..
అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి ..
ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ.. మీ
మాధవరం కృష్ణారావు,
ఎం.ఎల్.ఎ, కూకట్‌పల్లి
కూకట్‌పల్లిలో అంగరంగ వైభవంగా జరుగు
సద్దుల బతుకమ్మ వేడుకలకు విచ్చేస్తున్న ఆడపడుచులందరికీ
స్వాగతం.. సుస్వాగతం..
తేది: 29.09.2025, సోమవారం,
సమయం: సాయంత్రం 5:00 గంటల నుండి
వేదిక : రంగదాముని చెరువు
(IDL), కూకట్‌పల్లి ..
సతీష్ అరోరా,
కో ఆర్డినేటర్, BRS పార్టీ-
కూకట్‌పల్లి నియోజకవర్గం
ముద్దం నర్సింహయాదవ్
కార్పొరేటర్ -బోయిన్‌పల్లి
ఆవుల రవీందర్ రెడ్డి
పండాల సతీష్ గౌడ్
కార్పొరేటర్ - ఫతేనగర్
జూపల్లి సత్యనారాయణ
కార్పొరేటర్ - కూకట్‌పల్లి
మందడి శ్రీనివాసరావు
సబీహా గౌసుద్దీన్
కార్పొరేటర్ -అల్లాపూర్
టీ.మహేశ్వరి శ్రీహరి
కార్పొరేటర్ - బేగంపేట
తూము శ్రావణ్ కుమార్,
మాధవరం రోజాదేవి రంగారావు
కార్పొరేటర్: వివేకనంద నగర్
ఐరా - మాధవరం కృష్ణారావుగారి
మనుమరాలు

అయ్యప్ప ఆలయంలో అన్నప్రసాద వితరణ ప్రారంభం

చందానగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ పీజేఆర్ ఎన్‌క్లేవ్‌లోని అయ్యప్పస్వామి దేవాలయంలో నేటి నుంచి జనవరి 13 వరకు కొనసాగే అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమానికి కార్పొరేటర్లు జగదీశ్వర్‌గౌడ్, నార్నె శ్రీనివాస్, సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భక్తిభావం ఉన్న వ్యక్తులు క్రమశిక్షణకు నిదర్శనమన్నారు. దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములకు 108 రోజుల పాటు అన్నప్రసాద వితరణ చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో రవి, రమేష్‌గురుస్వామి, ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప మాలధారులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

ఘనంగా ఓనం వేడుకలు

ఖైల్‌కాలనీ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ వాటి విలువను ముందు తరాలకు తెలియజేయాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సూచించారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని అయప్పస్వామి దేవాలయ ప్రాంగణంలో నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఓనం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేరళ ప్రజల సంస్కృతి, ఐక్యత, విలువలను ఓనం ప్రతిబింబిస్తుందని, దేశంలో ఎక్కడ నివసిస్తూన్నా కేరళ సంప్రదాయబద్ధంగా పండుగను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. పండుగలో ప్రధానమైన తిరువోణం నాడు కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవడం వారిలోని ఆప్యాయతలు, ఐకమత్యానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల రాఘవరావు, నాయర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


మన్‌క్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

'మన్ కీ బాత్' వీక్షించిన బీజేపీ నాయకులు

హైదర్‌నగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.వంశీరెడ్డి సమక్షంలో హనుమాన్ శక్తి కేంద్రం ఇన్‌చార్జి పి.నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించేందుకు వివేకానందనగర్ క్లబ్‌హౌస్‌లో ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ లక్ష్మణ్ హాజరై పార్టీ నాయకులతో కలిసి కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

భగత్‌సింగ్‌కు నివాళి

హైదర్‌నగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): సీపీఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతిని కూకట్‌పల్లిలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జి.కృష్ణ. శ్రీనివాస్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.


కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మారెళ్ల శ్రీనివాసరావు

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

హైదర్‌నగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు దసరా పండుగ సందర్భంగా పీజేఆర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు దుస్తులు పంపిణీ చేశారు. అందరూ సంతోషంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు


కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని పాపారాయుడునగర్‌లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలు


చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో ఆదివారం నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ఫౌండేషన్ డైరెక్టర్ చెన్నకేశవరావు, ప్రతినిధులు సునీల్‌కుమార్ రెడ్డి, ప్రవల్లిక, ఆశ్రమ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. - మియాపూర్, (ఆంధ్రజ్యోతి)


అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ సాయి బాబా ఆలయంలో ధన లక్ష్మి అవతారంలో దర్శన మిచ్చిన అమ్మవారు


శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో ధనలక్ష్మి అలంకరణలో అమ్మవారు


వారాహీదేవి అవతారంతో దుర్గమ్మతల్లి


మహాఛండీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన ఎంఐజీ పోచమ్మతల్లి


కాత్యాయినీదేవిగా దర్శనమిచ్చిన యోగేశ్వరీదేవి


దత్తాత్రేయ కాలనీలో అమ్మవారి పూజల్లో పాల్గొన్న బోయ కిషన్ తదితరులు

జగన్మాతకు విశేష పూజలు

ఖైల్‌కాలనీ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): వైభవంగా జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని కనకదుర్గాదేవి ఆలయంలో దుర్గమ్మ వారాహీదేవి అవతారంతో దర్శనమిచ్చారు. వేముకుంట చందానగర్‌లోని మహాశక్తి లలితా పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని చండీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ ట్రస్టీ రవీందర్‌రావు, విజయలక్ష్మి ఆధ్వర్యంలో విశేష పూజలు జరుగుతున్నాయి. ఎంఐజీ కాలనీలోని పోచమ్మతల్లి దేవాలయంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. భెల్ టౌన్‌షిప్‌లోని యోగేశ్వరస్వామి దేవాలయం, బ్రాహ్మణ సంక్షేమ భవనం, కామాక్షి అమ్మవారి ఆలయాల్లో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.

చందానగర్ డివిజన్‌లో..

చందానగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): దేవీనవరాత్రి వేడుకల్లో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని పలు ఆలయాల్లో, కాలనీల్లోని మండపాల్లో ఏర్పాటు చేసిన దుర్గమ్మకు విశేష


వెంకటేశ్వరనగర్‌లో అమ్మవారి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు

పూజలు చేశారు. అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ షిరిడీ సాయి బాబా, శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి, పీజేఆర్ ఎన్‌క్లేవ్ అయ్యప్పస్వామి ఆలయాల్లో అమ్మవారిని ధనలక్ష్మి దేవి అవతారంలో అలంకరించి కుంకుమార్చన, చండీహోమం నిర్వహించారు. శివాజీనగర్ కట్టమైసమ్మకు స్వర్ణకవచాలంకరణ చేసి పూజలు చేశారు.

దత్తాత్రేయ కాలనీలో..

హైదర్‌నగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ దత్తాత్రేయ కాలనీలో యాదగిరి శ్రవణ్ మిత్రబృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద బోయ కిషన్ దుర్గేష్, జిల్లా గణేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

గోల్డెన్ తులిప్ కాలనీలో..

గచ్చిబౌలి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ తులిప్ కాలనీలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అమ్మవారికి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు మిరియాల రాఘవరావు, వీరేశం గౌడ్, సోమదాస్, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. శేరిలింగంపల్లి ఆదర్శనగర్‌లో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అమ్మవారికి పూజలు చేశారు.


చండీదేవి అలంకరణలో వేముకుంట లలితాపోచమ్మ అమ్మవారు


జీపీఆర్ఏ క్వార్టర్స్‌లోని రాజరాజేశ్వరి ఆలయంలో చండీదేవి అలంకరణలో అమ్మవారు


కొండాపూర్ గోల్డెన్ తులిప్ కాలనీలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు


దత్తాత్రేయ కాలనీలో అమ్మవారి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

అసైన్డ్ భూములపై హక్కులు కల్పించండి

- ప్రజా సదస్సులో పలువురు వక్తల డిమాండ్

కవాడిగూడ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమానంగా హక్కులు కల్పించాలని పలువురు వక్తలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కవాడిగూడ లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డా.బీఆర్ అంబేడ్కర్ భవన్‌లో తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజా సంఘాలతో కలిసి ఆదివారం ప్రజా సదస్సు నిర్వహించారు. సదస్సులో వక్తలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం అసైన్డ్ భూములకు సంపూర్ణ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.


ప్రజా సదస్సులో పాల్గొన్న జస్టిస్ చంద్రకుమార్, శివయ్య, సుదర్శన్‌బాబు తదితరులు

గత ప్రభుత్వం రైతు వేదికలకు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు బలవంతంగా లాక్కున్న అసైన్డ్ భూములకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోకుంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో అసైన్డ్ భూముల యజమానుల తరపున పోటీ చేస్తామని వారు హెచ్చరించారు. జస్టిస్ చంద్రకుమార్, అసైన్డ్ భూముల పరిరక్షణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల శివయ్య, ఎస్సీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్‌బాబు, ప్రొఫెసర్లు తిరుపతి, అన్వర్‌ఖాన్ పాల్గొన్నారు.

42 శాతం బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవద్దు

- జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు కుమారస్వామి

బర్కత్‌పుర, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో కల్పించిన 42 శాతం రిజర్వేషన్లను ఎవరూ అడ్డుకోవద్దని జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి కోరారు. అడ్డుకున్న వారి కుట్రల వెనుక శక్తులకు ఓటుతో బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఆదివారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ మేదర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కేపీ మురళీకృష్ణతో కలిసి ఆయన మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్లు అందాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం జీవో 9 జారీ చేసిందని, దీనిపై కొందరు కోర్టుకు వెళ్లి అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. రిజర్వేషన్ల బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండడం ఈ రిజర్వేషన్లను అడ్డుకోవాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. రాజ్యాంగంలోని 243 డీ(6) 243 టీ(6)


సమావేశంలో మాట్లాడుతున్న కుమారస్వామి

ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి రిజర్వేషన్లు పెంచే హక్కు ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం బీసీల ఆర్థిక, సామాజిక, రాజకీయ ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తోందన్నారు.

ఘనంగా ప్రపంచ హృదయ దినోత్సవం

గచ్చిబౌలి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ హుడా ట్రేడ్ సెంటర్ సీనియర్ సిటిజన్ భవనంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ టి.రామస్వామియాదవ్ ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పాతూరి అవినాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణంలో వచ్చే పెను మార్పులతో, మారిన జీవనశైలితో మానవులు గుండె జబ్బులతో సతమతం అవుతున్నారన్నారు. నష్ట నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ సంయుక్తంగా సెప్టెంబర్ 29న ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డా. అదిత్, ప్రొ.జయంత్‌కుమార్, నరసింహారావు, వేణుమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.


రన్‌ను ప్రారంభిస్తున్న ఆస్పత్రి వైద్యులు

ఒమేగా ఆస్పత్రి ఆధ్వర్యంలో..

హైదరాబాద్ సిటీ (ఆంధ్రజ్యోతి): వరల్డ్ హార్ట్ డే సందర్భంగా గచ్చిబౌలిలోని ఒమేగా ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన 'డోంట్ మిస్ ఏ బీట్' పేరుతో ఆదివారం 5కె మారథాన్, రన్‌ను ఒమేగా వైద్యులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ రన్‌లో వైద్యులు మహతి ప్రియదర్శిని, వికాస్‌రెడ్డి మద్దాలి, గణేష్ మాథన్, నాగూర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.


కమాన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కృష్ణారావు తదితరులు

టీవీఆర్ కాలనీ కమాన్ ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రతి కాలనీ, బస్తీకి చిరునామా అవసరమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ మేరకు బాలాజీనగర్ టీవీఆర్ కాలనీ కమాన్‌ను మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావుతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కాలనీలో భూగర్భ డ్రైనేజీ, పార్కు అభివృద్ధిపై స్థానికులకు ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, శర్మ, నవీన్‌గౌడ్, అనిల్, లలిత తదితరులు పాల్గొన్నారు.


అధికారులకు సూచనలు చేస్తున్న మాజీ కార్పొరేటర్ బాబురావు

ఐడీఎల్ ట్యాంక్‌పై బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అన్నారు. ఐడీఎల్ ట్యాంక్ (రంగధాముని చెరువు)ను జీహెచ్‌ఎంసీ మూసాపేట్ సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. కూకట్‌పల్లి గ్రామం, మూసాపేట్ పరిసర ప్రాంతాల నుంచి వచ్చే బతుకమ్మల ఊరేగింపు, నిమజ్జన ప్రక్రియ, సందర్శకులకు ఇబ్బందులు కలుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించారు. కార్యక్రమంలో ఈఈ రమేష్, ఏఈఈ వర్షిణి, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జి రంజిత్, నాయకులు కంచనపల్లి నాగరాజు, తులసీరామ్, భాస్కర్‌రావు, ఎస్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


దీప్తిశ్రీనగర్ రేగులకుంట నుంచి ధర్మపురి క్షేత్రం వెళ్లే రహదారి

అధ్వానంగా ధర్మపురి క్షేత్రం రోడ్డు

మియాపూర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ దీప్తిశ్రీనగర్ రేగులకుంట నుంచి ధర్మపురి క్షేత్రం వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు ఈ రోడ్డు వరద తాకిడికి కొట్టుకుపోయింది. చెత్త డంపింగ్ యార్డుకు భారీ వాహనాలు తిరగడంతోనూ రోడ్డు గుంతలమయంగా మారుతుంది. గత ఏడాది కాలంగా మరమ్మతులు చేపట్టకపోవడంతో ఇక్కడి ఆలయాలకు వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


రామకృష్ణ కుటుంబ సభ్యులను సన్మానించిన సీఆర్ ఫౌండేషన్ ట్రెజరర్ చెన్నకేశవరావు తదితరులు

సీఆర్ ఫౌండేషన్‌ను సందర్శించిన రామకృష్ణ

మియాపూర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): భారత కమ్యూనిస్టు పార్టీ 25వ మహాసభలో జాతీయ కార్యదర్శివర్గ ఆహ్వానితునిగా ఎన్నికైన సీఆర్ ఫౌండేషన్ కార్యవర్గ సభ్యుడు కే రామకృష్ణ చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్‌ను సందర్శించారు. భారత కమ్యూనిస్టు పార్టీ వృద్ధ నాయకులు ఐదుకల్లు అరుణకుమారి ఐఎస్ రాజు, ఝాన్సీ దంపతులు, సీనియర్ పాత్రికేయుడు ఏ బీకే ప్రసాద్, వెలుగోలు సాంబశివరావు తదితరులను పరామర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ ఆహ్వానితులుగా ఎన్నికై మొదటిసారిగా సీఆర్ ఫౌండేషన్‌ను సందర్శించిన రామకృష్ణ దంపతులను సీఆర్ ఫౌండేషన్ ట్రెజరర్, వృద్ధాశ్రమ డైరెక్టర్ వీ చెన్నకేశవరావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ కమిటీ సభ్యులు తమ్మారెడ్డి తానియా, డాక్టర్ ఎం గోపీచంద్, ఎన్ రాజేంద్రరావు, హోం మేనేజర్ శ్రీనివాస్, వృద్ధాశ్రమవాసులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది

సౌర విద్యుత్ వినియోగంపై అవగాహన

హైదర్‌నగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కాలుష్యాన్ని తగ్గించేందుకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ప్రచార కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విద్యుత్ అధికారులు ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు పీఎం సూర్యఘర్ యోజన, పీఎం కుసుమ్ యోజన, బయోగ్యాస్, సోలార్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టీజీఆర్‌ఈడీసీఎం జిల్లా అధికారి పవన్‌చందు, టీజీఎస్‌పీడీసీఎల్ కూకట్‌పల్లి ఏఈ చైతన్య, ఆల్విన్‌కాలనీ ఏఈ పీరునాయక్ సూచించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంలో భాగంగా సోలార్ రూఫ్ టాప్స్ ఏర్పాటు చేసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ఈ పథకంతో గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందన్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మహిళలకు చీరల పంపిణీ

హైదర్‌నగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మను పురస్కరించుకుని ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని ఆడపడుచులకు ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను గౌరవిస్తూ పేదింటి ఆడపడుచులు పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో రామకృష్ణగౌడ్, స్థానికులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు నరేందర్ రాజు

దూలపల్లి సహకార సంఘం ఆదాయం రూ.1.25 కోట్లు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : దూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 68వ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. సంఘం అధ్యక్షుడు జి.నరేందర్‌రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీఈఓ కృష్ణ 24-25 సంవత్సర వార్షిక నివేదికను సభ్యులకు అందజేసి.. సంఘంలో జరిగిన ఆర్థిక లావాదేవీలు, ఆదాయ, వ్యయాలను వివరించారు. ఈ సంవత్సరంలో రూ.1,25,50,723 నికర ఆదాయం వచ్చిందని తెలిపారు. ఇంత ఆదాయం రావడం సంఘం చరిత్రలో మొదటిసారి అని చెప్పగా సభ్యులు హర్షం వ్యక్తం చేసి, వార్షిక నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో సభ్యులు చింతల మధుసూదన్, పెద్దనోళ్ల మల్లేశం, గుర్రాల కృష్ణ, డప్పు నరేందర్, సగ్గిడి సావిత్రి, సత్యనారాయణ, శ్రీనివాస్, మధుసూదన్, జెమ్మి నాగమణి, మదన్‌రావు, ఖాతాదారులు పాల్గొన్నారు.


కొంపల్లి పరిధిలోని సాయికృష్ణ అపార్టుమెంట్‌లో దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే వివేకానంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలంయాదవ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్‌గౌడ్ తదితరులు


చందానగర్‌లో అమ్మవారికి పూజలు చేసిన కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్ తదితరులు


రాఘవేంద్ర కాలనీలో పూజల్లో పాల్గొన్న బీజేపీ నేత భరత్ సింహారెడ్డి

ఘనంగా దేవీనవరాత్రులు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో 7వ రోజైన ఆదివారం అమ్మవారి ఆలయాలు, మండపాల వద్ద హోమాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. పలు మండపాల వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

-కుత్బుల్లాపూర్ జోన్ బృందం,సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి)


నిజాంపేటలో హోమం చేసున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు


ఎంఎస్‌రెడ్డినగర్‌లో ఉద్యమనేతలు మాధవరెడ్డి, మధుసూదన్‌రాజు


అంబేడ్కర్‌నగర్‌లోని మండపం వద్ద అన్నదానానికి హాజరైన భక్తులు

రోడ్డును తవ్వేస్తున్నా పట్టించుకోని అధికారులు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : చింతల్ డివిజన్ చంద్రానగర్ రోడ్ నెంబర్ 1లో సీసీ రోడ్డును ఆదివారం కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వేశారు. కొత్తగా వేసిన అద్దంలాంటి రోడ్డు తవ్వేస్తున్నా అధికారులు పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇష్టానుసారంగా రోడ్లను తవ్వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేలను కలిసిన చింతల్ రెసిడెన్షియల్ అసోసియేషన్ సభ్యులు


అసోసియేషన్ సభ్యులను సత్కరించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ చింతల్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌లను వారి కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను వారు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు రాధాకృష్ణారెడ్డి, రామకృష్ణ, కోశాధికారి సత్తయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, సభ్యులు బాలకృష్ణారెడ్డి, శ్రీరామ్మూర్తి, శ్రీకాంత్‌రెడ్డి, రాఘవేంద్రగౌడ్, పరమేష్, పురుషోత్తంరెడ్డి, దేవేందర్‌రెడ్డి,రాజ్‌కుమార్,సదానంద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పిల్లలకు చదువుతో పాటు సంస్కారం నేర్పాలి

- ఆర్‌ఎస్‌ఎస్ సంయోజక్ కళావిభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్‌జీ


మాట్లాడుతున్న ప్రసాద్‌జీ

నిజాంపేట సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో భారత దేశం ప్రపంచంలోనే సర్వోన్నంతంగా ఎదిగిన నాడు ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం పూర్తవుతుందని ఆర్‌ఎస్‌ఎస్ అఖిల భారత సంయోజక్ కళావిభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్‌జీ అన్నారు. ప్రగతినగర్‌లోని పట్టాభిరామాంజనేయ ఆలయంలో జరిగిన విజయదశమి ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆర్‌ఎస్‌ఎస్ పంచపరివర్తన్ విషయాలైన కుటుంబ ప్రబోధం, సామాజిక సామరస్యత , పర్యావరణం, స్వదేశం, పౌర నియమాలు, బాధ్యతలు అనే అంశాలపై వివరంగా చర్చించారు. కుటుంబ వ్యవస్థను బాధ్యతో పాటు మన పిల్లలకు చదువు, సంపాదనే కాకుండా సంస్కారాన్ని, విలువలను నేర్పించాలన్నారు. అనంతరం డాక్టర్ మేజర్ నిఖిలేష్ మాట్లాడుతూ, సంఘ్ స్వయం సేవకులు దేశం కోసం నిస్వార్థంగా పని చేస్తూ, దేశాన్ని 2047 నాటికి ప్రపంచంలో నెంబరు వన్ స్థానానికి తీసుకు వెళ్తున్నారన్నారు. కార్యక్రమం ప్రారంభంలో మహిళలు లలితా సహస్రనామ పారాయణం, ఆయుధ పూజ అనంతరం ప్రసాద వితరణ చేశారు.

'అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమించాలి'

షాపూర్‌నగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో అసమానతలు లేని సమాజనం కోసం ఉద్యమించాలని డీవైఎఫ్‌ఐ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు ఆది నాగరాజు అన్నారు. భగత్‌సింగ్ 118వ జయంతి సందర్భంగా ఆదివారం డీవైఎఫ్‌ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్‌నగర్ రైతు బజార్ నుంచి ఉషోదయ టవర్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ మాజీ అధ్యక్షుడు పసుల అంజయ్య, డీవైఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యులు ఆంజనేయులు, పాషా, కృష్ణ, రవి, లక్ష్మణ్‌రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


వైద్య శిబిరాన్ని ప్రారంభించిన బీజేపీ నాయకులు

దుండిగల్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో సీటీ న్యూరో సెంటర్ సీఎంసీ వారు బౌరంపేటలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి హాజరై మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డితో కలిసి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సెప్టెంబరు 15 ప్రధాని మోదీ జన్మదినం నుంచి గాంధీ జయంతి వరకు 15 రోజుల పాటు సేవా కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు స్వచ్ఛ భారత్, హరితహారం, వైద్య, రక్తదాన శిబిరాలను బీజేపీ తరఫున నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీజేపీ ప్రధాన కార్యదర్శి విగ్నేశ్వరచారి, మాజీ ఎంపీటీసీ జంగారెడ్డి, సీనియర్ నాయకులు గోనె మల్లారెడ్డి, నల్ల రామచంద్రారెడ్డి, సీతారమరెడ్డి, రోజా, వెంకటేష్‌నాయక్, నర్సింగరావు పాల్గొన్నారు.

అర్హులంతా సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలి


ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేస్తున్న కిషోర్‌రెడ్డి, గణేష్

దుండిగల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొంగునూరి కిషోర్‌రెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని చర్చి గాగిళ్లాపూర్‌కు చెందిన వాసన్ ఖాన్ తన కుమార్తె ఫాతిమా భాను అనారోగ్యానికి గురికావడంతో చికిత్స నిమిత్తం ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించాలని కిషోర్ రెడ్డిని కోరాడు. స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2 లక్షల 50 వేలు మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసీ పత్రాన్ని ఆదివారం లబ్ధిదారు కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

దుండిగల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : మానసిక ఒత్తిడిని తట్టుకోలేక ఓ యువకుడు చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం... షాపూర్‌నగర్‌లోని ఎన్‌ఎల్‌బీ నగర్‌కు చెందిన యుగందుల నవమోహన్ కుమారుడు చరణ్‌దీప్(24) ఈనెల 27వ తేదీన ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. 28వ తేదీన ఉదయం 7 గంటలకు హెచ్‌ఎంటీ అటవీ ప్రాంతంలోని చెట్టుకు ఉరేసుకుని మృతి చెంది ఉన్నాడు. డయల్ 100 ద్వారా పోలీసులకు తెలిపింది. పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహం వద్ద లభించిన ఆధారాలతో కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. కాగా, చరణ్‌దీప్‌ది సున్నిత మనస్తత్వమని, మానసిక ఒత్తిడితోనే ఆత్మహత్య చేసుకొని ఉంటాడని, కుమారుడి మృతిపై తమకు ఎలాంటి అనుమానం లేదని తల్లిదండ్రులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సంఘం సభ్యురాలు

ఆదర్శనగర్ అభివృద్ధికి కృషి

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఆదర్శనగర్ సహకార గృహ నిర్మాణ సంఘం 9వ సర్వసభ్య సమావేశం కాలనీలోని కమ్యూనిటీహాల్లో ఆదివారం జరిగింది. సంఘం అధ్యక్షుడు ఎ. శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాలనీలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి, జరగాల్సి అభివృద్ధిపై చర్చిండంతో పాటు పలువురు సభ్యులు తెలియజేసిన సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని తీర్మానించారు. తమ సంఘానికి సహాయ సహకారాలందిస్తున్న ప్రతి ఒక్కరికీ సంఘం అధ్యక్షుడు కృతజ్ఞతలు తెలిపాడు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. సమావేశంలో ఆదర్శ నగర్ అసోసియేషన్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.